

విశ్వవిద్యాలయ స్థాయి తొలి తెలుగు వార పత్రిక

# నన్నయ వాణి

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

: www.aknu.edu.in
: nannayavani@aknu.edu.in
: nannayanewstv
: Adikavi Nannaya University
: 9701293231

గౌరవ సంపాదకులు
ఆచార్య మొక్కా జగన్నాథరావు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కుల సచివులు

సంపాదకులు
డా.తలారి వాసు, సహాయాచార్య, తెలుగు శాఖ
పువ్వల ఆనంద్, ప్రజా సంబంధాల అధికారి, కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 2 | సంచిక : 11 | 20-12-2021 | పుటలు : 4





## పరిశోధనలలో నాణ్యత పెరగాలి



**09.12.21 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని పరిశోధన విద్యార్థులు చేస్తున్న పరిశోధనలలో నాణ్యత పెరగాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వ విద్యాలయంలోని గురువారం తెలుగుశాఖ పరిశోధన విద్యార్థులకు జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ టూ సీనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ కన్వర్షన్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. కమిటీ నిపుణులుగా యోగి వేమన యూనివర్సిటీ సీఈ ఆచార్య ఎన్.ఈశ్వరరెడ్డి, విశ్రాంత ప్రిన్సిపాల్ డా.చిలుకోటి కూర్మయ్య హాజరై పరిశోధక విద్యార్థులకు వ్యక్తిగత ఇంటర్వ్యూలు నిర్వహించారు. తరువాత నిపుణుల కమిటీని వీసీ, తెలుగు అధ్యాపకులు మరియు పరిశోధకులు సన్మానించారు. అలాగే సీనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ కు అవకాశం కల్పిస్తూ ప్రోత్సహించిన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావును విద్యార్థులు, అధ్యాపకులు సన్మానించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విశ్వ విద్యాలయంలో నాణ్యమైన పరిశోధనలు జరగాలని, పరిశోధనలకు కేంద్రంగా విశ్వవిద్యాలయం ఉండాలని అన్నారు. పరిశోధన ప్రమాణాలను పాటిస్తూ విలువలతో కూడిన పరిశోధనలను సమాజానికి అందించాలన్నారు. విద్యార్థులకు అధ్యాపకులు, నిపుణులు చక్కని మార్గనిర్దేశం చేసి ఉన్నత పరిశోధకులుగా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థుల ఉన్నతి, విశ్వవిద్యాలయ ప్రగతి మనకు నిజమైన సన్మానమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, తెలుగుశాఖ కోఆర్డినేటర్ డాక్టర్ కె.వి.ఎన్.డి.వరప్రసాద్, డా.టి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


## సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోండి

**18.12.21 (మీడియాసెల్)** సమాచార హక్కు చట్టాన్ని ప్రతీ ఒక్కరూ సమగ్రమైన మార్గంలో సద్వినియోగం చేసుకోవాలని, సమాజహితంగా సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించుకోవాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీలో ఈసీ హాల్ లో శనివారం సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వీసీ ఆచార్య జగన్నాథరావు మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకమైన పరిపాలన అందించడంలో సమాచార హక్కు చట్టం కీలక పాత్రను పోషిస్తుందని అన్నారు. సమాజహితం కోసం సమాచార హక్కు చట్టం ప్రజలకు ఆయుధంలా ఉపయోగపడుతుందని తెలిపారు. కొందరు సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగం చేస్తుంటారని అటువంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేసారు. కార్యాలయాల ఉన్నతాధికారులకు సమాచార హక్కు చట్టం ద్వారా ఎటువంటి సమాచారాన్ని వెల్లడించవచ్చు అనే విషయాలపై ఇటువంటి అవగాహన ఎంతో అవసరమని తెలియజేసారు. ప్రముఖ న్యాయవాది రహీమున్నిసా బేగం మాట్లాడుతూ ప్రభుత్వ పరిపాల పారదర్శకతను పెంచడం, అవినీతిని నిర్మూలించడం, అన్యాయాలను అరికట్టటం కోసం సమాచార హక్కు చట్టం వచ్చిందని అన్నారు. కొందరు వ్యక్తిగత స్వార్థం కోసం సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారని చెప్పారు. న్యాయబద్ధమైన ప్రశ్నలకు మాత్రమే సమాచార హక్కు చట్టం ద్వారా జవాబు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. సమాచార హక్కు చట్టం ద్వారా వచ్చే వివిధ రకాల ప్రశ్నలకు ఏ విధంగా స్పందించాలి అనే అంశాలను క్షుణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎస్.టేకి, డా.కె.రమణేశ్వరి, డా.వి.పెర్సిస్, డా.కె.సుబ్బారావు, ఫైనాన్స్ ఆఫీసర్ సత్యనారాయణ, డీన్స్, అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.



సమాచార హక్కు చట్టంపై మాట్లాడుతున్న వీసీ

## మంచిమాట



మనం మాత్రమే ఎదగాలనుకున్నప్పుడు
మనం పడిపోతే పట్టుకోవటానికి
ఎవరూ ఉండరు.
మనతోపాటు మనచుట్టూ ఉన్న వాళ్లు
కూడా ఎదగాలని అనుకున్నప్పుడు మనం
పడిపోతే పట్టుకోవటానికి పది చేతులు
వస్తాయి.

## బిపిన్ రావత్‌కు నివాళి



**14.12.21 (మీడియాసెల్)** హెలీకాప్టర్ ప్రమాదంలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ ( సీడీఎస్ ) జనరల్ బిపిన్ రావత్ మరణించడం బాధాకరమని, దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య జగన్నాథరావు విచారం వ్యక్తం చేశారు. భారత సైన్యంలో అత్యుత్తమ స్థాయికి చేరుకుని, దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమైనవని పేర్కొన్నారు.యూనివర్సిటీలో సోమవారం నిర్వహించిన సంతాప సభలో బిపిన్ రావత్ చిత్రపటానికి పూలమాలవేసి,శ్రద్ధాంజలి ఘటించారు. త్రిదళాధిపతిగా ఆయన అందించిన సేవలను పలువురు కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కొద్దిసేపు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ , ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎస్.టేకి , డాక్టర్ వి.పెర్సిస్, ఈసీ మెంబర్ డాక్టర్ బి.జగన్మోహన్ రెడ్డి, డీన్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



పూలమాల వేసి , శ్రద్ధాంజలి ఘటిస్తున్న ' నన్నయ ' వీసీ ఆచార్య జగన్నాథరావు



మీ సేవల్ని ఈ దేశం మరచిపోదు
చిత్రకారులు: ఎస్.రాంబాబు

## సంపాదకీయం



# పాదస్పర్శ

క్రీస్తు భూమిమీద సంచరించిన సందర్భం గొప్ప చరిత్ర. భౌతికంగా ఆయన ముప్పది మూడున్నర సంవత్సరాలే జీవించారు. అతి తక్కువ కాలంలోనే సమసమాజ నిర్మాణానికి బాటలు వేశారు. మనుషుల మధ్య వేళ్లూనుకుపోయిన సామాజిక సంఘర్షణను నివారించటానికి ప్రేమ పునాదులు వేశారు. మహోన్నతమైన తన బోధనల ద్వారా మనిషిలోని అంతర చైతన్యాన్ని రగిలించారు. అమోఘమైన సేవ ద్వారా లోకంకోసం మరణాన్ని జయించి తిరిగి లేచారు. ఆయన పాదాలు అనేక ప్రాంతాలను పావనం చేశాయి.మనిషిలోని మానసిక సంఘర్షణను అణచివేశాయి. ఆయన ప్రేమ సందేశం అశేష ప్రజావాహినికి శాంతి సూత్రాన్ని అందించింది. ఆయన సందర్శించిన ప్రాంతాల్లో బరువెక్కిన గుండెలు తేలికపడ్డాయి. బెత్లెహేము రొట్టెల గృహం. అది సస్యశ్యామలమైన ప్రాంతం. మనిషి ఆకలిని తీర్చే స్థలం.

భగవంతుణ్ణి దర్శించటానికి కావలసింది దీనమైన మనసు. తగ్గింపు స్వభావం. దైవదర్శనానికి మనసు శుద్ధిగా ఉండటం. ఆత్మలో దీనత్వం చాలా అవసరం. క్రీస్తు బెత్లెహేములో పుట్టాడనే మాట ఒక చరిత్ర.వారి బోధనల ద్వారా మనిషి తనను తాను తెలుసుకొని పరిపూర్ణంగా వ్యక్తిత్వాన్ని సంతరించుకుని గొప్పవాడు కాగలిగితే, పదిమందికి ఉపయోగపడే సమర్పణ భావంతో మనగలుగుతుంటే అది క్రీస్తు సమాజానికందించిన మానవ హృదయంలో మహోదయంగా నిలుస్తుంది.

భక్తి తత్త్వం, దైవత్వ భావన విడిపోయిన జీవితాలను వికసింపజేస్తుంది.మోడువారిన బ్రతుకులను చిగురింప చేస్తుంది. సమరయులు అనే తెగ యూదుల ద్వారా తీవ్రంగా ద్వేషింపబడుతున్న సమయంలో క్రీస్తు ఆ ప్రాంతంలో అడుగుపెట్టి శత్రుత్వాన్ని రూపుమాపారు. తనకు మనుషులంతా ఒక్కటేనని నిరూపించారు. ఎన్నో ఏళ్లుగా కట్టబడిన సంకుచితమైన ఎడబాటు గోడల్ని కూల్చివేశారు. సమాజానికి ప్రయోజనాత్మకమైన ఆనంద కల్పనయే తన లక్ష్యమని నిరూపించారు. ఉన్నతమైన ఆయన వ్యక్తిత్వాన్ని మనకు మాదిరిగా మిగిల్చి వెళ్లారు. జీసస్ మనకందించిన ఆదర్శాలు, ప్రేమ, బోధనలు, జీవన విధానం, నిరాడంబరత, ఆత్మీయ భావన, సమర్పణ... ఇవి మనిషి మనీషిగా జీవించడానికి ఉపకరణాలు. వాటి సాయంతో నిర్మలంగా, సహోదరులుగా సమైక్య భావనతో, మత సామరస్యంతో జీవిస్తూ సమాజానికి శాంతిని, సౌభ్రాత్రాన్ని అందించటం, ఒకరి పట్ల ఒకరు ప్రేమను కలిగి ఉండమని ఆయన మనకిచ్చిన క్రొత్త ఆజ్ఞను శిరసా వహించటం... అదే మన కర్తవ్యం! అదే ఆయన పట్ల మనం చూపే భక్తికి నిదర్శనం!!

# ది స్కై గెట్స్ డార్క్ స్లోలీ

## పుస్తకం






ఇది జో డాక్సిన్ అనే చైనీస్ రచయిత వృద్ధాప్యం గురించి, వృద్ధుల సమస్యల గురించి చిత్రీకరించిన అద్భుతమైన నవల. మనమంతా ఎప్పుడో ఒకప్పుడు తెలియకుండా వృద్ధాప్యంలోకి అడుగుపెడతాం. అందులో అనివార్యమైనవి, సున్నిత మైనవి అయిన అంశాలెన్నో ఉంటాయి. వాటిని సరిగ్గా అర్థం చేసుకోలేక మనోవ్యథకు గురయ్యే వృద్ధుల గురించి ఈ నవలలో చక్కగా వర్ణించారు. అపరాధ భావంతోనో, అహంభావంతోనో, మితిమీరిన ఆత్మస్థైర్యంతోనో లేక అంతుపట్టని ఆత్మన్యూనతా భావంతోనో సతమతమయ్యే ఎందరో వయోవృద్ధుల జీవితాలలోకి తొంగిచూసి, వారి ఆత్మగత భావాలను, అనుభవాలను క్రోడీకరించి వ్రాసిన గొప్ప మనో విశ్లేషణా గ్రంథమిది. రచయిత అనేక అంశాలను పరిశీలించి, అనేకమంది అనుభవాలను సమీక్షించి వాటిని ముఖ్యమైన కొన్ని సూత్రాలుగా పొందుపరచి మనకు అందిస్తున్నారు.

నవల టైటిల్ ను యథాతథంగా తీసుకుంటే దాని అర్థం– ఆకాశం నెమ్మదిగా చీకటవుతుంది అని. పగలంతా జ్వాజ్వల్యమానంగా వెలిగిన సూర్యుడు సాయంత్రానికి అస్తమిస్తాడు. పొద్దు వాలి, చుక్కలు పొడుచుకొచ్చే వేళకు ఆకాశం నెమ్మదిగా చీకటవుతుంది. 60 ఏళ్ళు దాటిన వారికి కూడా జరిగేది ఇదే. అంతకుముందు విస్తృతంగా ఉన్న మన పరిచయాలు, సంబంధాలు నెమ్మది నెమ్మదిగా తగ్గనారంభిస్తాయి. వెలుతురులో ఎంత బాగా మన పనులు చేసుకున్నామో, చీకటిలో కూడా అలానే ఉండడానికి సిద్ధం కావాలి. యవ్వనాన్ని ఎలాగ గడిపామో, వార్ధక్యాన్ని కూడా ధైర్యంగా గడపాలి.చాలామంది వృద్ధులు తమకే అన్నీ తెలుసని, తమ జీవితానుభవం చాలా గొప్పదని అనుకుంటూ ఉంటారు. కాని ముసలితనంలో వచ్చే శారీరక, మానసిక సమస్యలను ఎదుర్కొనడంలో వారి పరిజ్ఞానం చిన్న పిల్లలతో సమానం. వచ్చే సమస్యలకు తగిన సన్నద్ధత విషయంలోను, వాటిని పరిష్కరించడంలోను విఫలమవుతూ ఉంటారు. దానివల్ల వారు తీవ్రమైన వత్తిడికి గురై అనారోగ్యం పాలవుతారు. ఇటువంటి పరిస్థితి నుండి తప్పించుకోవాలంటే, వారు విషయాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని, కొన్ని సూత్రాలను పాటించాలి. అవేమిటో ఈ నవలా రచయిత వారికి సూటిగా చెప్తున్నాడు. మీకు బాగా పరిచయస్తులైన వారు ఒక్కొక్కరుగా ఈ లోకాన్ని వదిలి వెళ్ళిపోవచ్చు. అది మీకు ఎంతో బాధను కలిగించవచ్చు. మీ కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు ఇలా ఎవరైనా కావచ్చు. వారు లేని లోటు మీకు భరించలేనిదిగా అనిపించవచ్చు

మీరు ఇంతకుముందు ఎంత గొప్ప ఉద్యోగం చేసి ఉన్నా, ఎన్ని పదవులు అలంకరించినా మీ వయస్సు పెరుగుతున్న కొద్దీ మిమ్మల్ని సమాజం పట్టించుకోదు. పెరుగుతున్న మీ వయసు మీకు ముసలివాడు అనే ముద్ర వేస్తుంది. క్రమంగా మీ చుట్టూ ఉన్నవారు మిమ్మల్ని పట్టించుకోవడం మానేస్తారు. దానికి మీరు బాధపడకూడదు. అది సహజం. మీరు ఒక ప్రక్కగా నిలబడి మీకంటె చిన్నవారు చేసే హడావుడిని, సంతోషాలను, సంబరాలను మౌనంగా వీక్షించాల్సి ఉంటుంది. అలా మౌనంగా ఉన్నపుడే మీకు లభించవలసిన గౌరవం మీకు లభిస్తుంది.

వయస్సు పెరుగుతున్న కొద్దీ మీకు అనారోగ్య సమస్యలు పెరిగే అవకాశం ఉంది. బి.పి., షుగర్ వంటి సమస్యలతో సహజీవనం సాగించడం ఇప్పుడు సర్వ సాధారణమై పోయింది. భగవంతుని దయవల్ల మీకు ఏ రకమైన ఆరోగ్య సమస్యలు లేకపోతే చాలా మంచిది. ఒకవేళ ఉన్నా అధైర్య పడకండి. సరైన వైద్యుల పరిరక్షణలో సరైన మందులు వాడుతూ మీ ఆరోగ్యాన్ని సంరక్షించుకోండి.

మీ సంపాదన పట్ల, మీరు దాచుకున్న సొమ్ము పట్ల చాలా జాగ్రత్తగా ఉండండి. కష్టపడి మీరు కూడబెట్టుకున్న ధనాన్ని ఎగరేసుకు పోవడానికి ఎందరో మోసగాళ్ళు, నయ వంచకులు మీ చుట్టూ తిరుగుతూ ఉంటారు. నేడు సైబర్ క్రైమ్ పేరుతో జరుగుతున్న అనేక మోసాలకు మీరు బలికాకుండా చూసుకోండి. మీ ధనాన్ని మీకు ఇష్టమైన విధంగా ధర్మ కార్యాలకు గాని, దైవ కార్యాలకు గాని వినియోగించండి. మిమ్మల్ని నమ్ముకుని సేవ చేసే పనివారికి, మీ సమీప బంధువులకు మీ ధనాన్ని ఖర్చు చేయండి. అర్హులైన వారికి దానం చేయండి. కాని మీ అవసరాలకు, మీ ఆరోగ్యం కొరకు తగినంత ధనాన్ని ఎప్పుడూ ఉంచుకోండి. మీ స్నేహితులతో ఆనందంగా గడపండి. ధనం పంచుకుంటే తరుగుతుంది, కాని ఆనందం పంచుకుంటే పెరుగుతుంది.

చివరిగా, ఈ విషయాలు కూడా గుర్తుంచుకోండి.

ఆకాశంలో నెమ్మది.... నెమ్మదిగా చీకటి తెరలు ముసురుకొని, రాత్రి ప్రవేశించినట్లే, మనలో ప్రతి ఒక్కరి జీవితం లోను వృద్ధాప్యం అనే చీకటి తెరలు ప్రవేశించి, రాబోయే కటిక చీకటికి మనల్ని సన్నద్ధం చేస్తాయి. ఇది అనివార్యం. కనుక ప్రశాంత చిత్తంతో వృద్ధాప్యాన్ని స్వీకరించండి. ఒక సింహం లాగ మీ జీవితాన్ని సింహావలోకనం చేసుకోండి. ఒక గరుడ పక్షి లాగ మీ జీవితాన్ని విహంగ వీక్షణం చేయండి. ఒక సనాతన సంప్రదాయ అనుయాయిగా మీ గురించి మీరు ఆత్మావలోకనం చేసుకోండి. మీ నేటి పరిస్థితికి ఎవర్నీ నిందించకండి. ఇప్పటికైనా మీ వల్ల జరగాల్సిన పనులు ఉండి ఉంటే వాటిని పూర్తిచేయండి. ఎదుటివారిని చులకనగా చూడకండి. తక్కువ చేసి మాట్లాడకండి. ఇప్పటినుంచీ మీరు మీ అనుబంధాలను క్రమక్రమంగా తగ్గించుకోవాలి. ఈ లోకాన్ని వదలి వెళ్ళే సమయానికి మీరు ఏ తాపత్రయం, తపన లేకుండా ప్రశాంతంగా ఉండాలి. అందుకు ఇప్పటినుంచే మిమ్మల్ని మీరు తీర్చి దిద్దుకోవాలి. మీ ప్రయాణం అనివార్యం. ఇది లోక సహజం. ప్రకృతి సహజం. కాలమనే అనంత ప్రవాహంలో మనమంతా ఎప్పుడో ఒకప్పుడు కలసి పోవాల్సిందే. ఆ ప్రవాహానికి ఎదురీదాలని అనుకోవడం పొరపాటు. ముదిమి వయసులో ఆ ప్రవాహంతో పాటు ప్రయాణించి పరమాత్మ అనే మన గమ్యాన్ని చేరుకోవడమే మనందరి కర్తవ్యం.

# గూడెం క్యాంపస్‌లో ఫార్మసీ క్లబ్స్

**18.12.21 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాసిటీకల్ సైన్సెస్ తాడేపల్లిగూడెంలో స్టూడెంట్స్ క్లబ్స్ ను క్యాంపస్ ప్రిన్సిపల్ ఆచార్య కె. శ్రీరమేష్ ప్రారంభించారు. హెల్త్ మేనేజ్మెంటల్ అండ్ కమ్యూనిటీ సర్వీసు క్లబ్, ఎన్విరాన్మెంటల్ ఈకో అండ్ స్వచ్ఛభారత్ క్లబ్, ఆర్ట్స్ అండ్ కల్చర్ క్లబ్, మహిళా సాధికారత క్లబ్, స్పోర్ట్స్ క్లబ్ వంటి ఐదు క్లబ్ లను యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ వారు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కోర్స్ కోఆర్డినేటర్స్ డా.హీరా బట్టు, జె.కృష్ణం రాజు, బి.ఎల్. వెంకటరమణ, డా.ఎల్. సురేంద్రబాబు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఒత్తిళ్లను శాస్త్రీయంగా దూరం చేద్దాం


ప్రముఖ మానసిక నిపుణులు డా.నగేష్ ను అభినందిస్తున్న వీసీ

## మానసిక నిపుణులు బి.నగేష్

**17.12.21 (మీడియాసెల్)** ప్రస్తుత ఆధునిక కాలంలో పోటీ ప్రపంచంలో అందరూ తీవ్ర ఒత్తిళ్లకు లోనవుతున్నారని, మానసిక రుగ్మతలను శాస్త్రీయంగా నయం చేయవచ్చునని ప్రముఖ సైకాలజిస్ట్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్ బెంగళూరులోని సైకాలజిస్ట్ డా. బి.నగేష్ అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ 'మేనేజ్మెంట్ స్ట్రెస్' అనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.బి.నగేష్ పాల్గొని అధ్యాపకులకు విద్యార్థులకు స్ట్రెస్ మేనేజ్మెంట్ కు సంబంధించిన పలు అంశాలను సూచించారు. ప్రస్తుత కాలంలో పోటీతత్వం పెరిగి విద్యార్థులు ఎక్కువగా ఒత్తిళ్ళకు, మానసిక రుగ్మతలకు గురవుతున్నారని అన్నారు. వాటి నుండి విముక్తి పొందే శాస్త్రీయ మార్గాలను వివరించారు. విద్యాభ్యాసం నేపథ్యంలో తల్లిదండ్రులకు దూరంగా హాస్టల్స్లో ఉంటున్న విద్యార్థులకు ,స్ట్రెస్ మేనేజ్మెంట్ మెలకువలు ఎంతో అవసరం అన్నారు. అధ్యాపకులు విద్యార్థులకు అవసరమైన మనోధైర్యాన్ని అందిస్తూ వారికి చక్కని మార్గనిర్దేశం చేస్తూ ఉండాలన్నారు. విశ్వవిద్యాలయంలో పని చేసే సిబ్బంది కూడా ఒత్తిళ్లకు, మానసిక రుగ్మతలకు దూరంగా ఉండాలన్నారు. మానసిక ప్రశాంతతతో చేసే పని సఫలీకృతం అవుతుందని తెలిపారు. పాజిటివ్ ఎనర్జీతో ప్రతికూల పరిస్థితులను కూడా అధిగమించవచ్చునని చెప్పారు. చక్కని ఉపన్యాసంతో విద్యార్థుల్లో, అధ్యాపకులలో మానసిక వికాసాన్ని నింపిన డాక్టర్ బి.నగేష్ను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.టేకి తదితరులు పాల్గొన్నారు.

## ఉపకులపతి ఉవాచ

### కరుణోదయం!



మనిషికి మార్గం చూపేవే మత ధర్మాలు.
మంచి చెడుల మధ్య అంతరాన్ని తెలిపేవే ధార్మిక గ్రంథాలు. ప్రేమ, కరుణ, శాంతి - ఈ మూడింటి కలయిక బైబిల్ !
జీసస్ జన్మించిన దివ్య ఉషస్సే క్రిస్మస్!!

చిన్న చిన్న మలుపులతో,చక్కని సందేశాలతో బైబిల్ సాహిత్యంలో ఎన్నో కథలు ఉన్నాయి. మంచిని, మానవత్వాన్ని, విలువల్ని, విశ్వాసాన్ని, సహకారాన్ని బలంగా బోధిస్తాయి. వేల సంవత్సరాల నాటి పాత్రలే అయినా నేటి సమాజంలో సమస్యల కూడలిలో, సవాళ్ల మజిలీలో ప్రతిబింబిస్తూ పరిష్కారాలనిస్తాయి. మార్గం మంచిదైనప్పుడు ఇరుకుగా ఉన్నా ఆ దారిలోనే ప్రయాణించమని, నిత్యం సంతోషంగా ఉంటూ కృతజ్ఞతా గుణాన్ని వదిలి పెట్టవద్దని సందేశాన్నిస్తాయి. ఆ సందేశాన్ని స్వీకరించి ఆచరిస్తూ కరుణామయుని వేకువ సంబరాల్ని జరుపుకుంటున్న అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

మొక్కా జగన్నాథరావు

# ఎమ్.ఎస్.ఎన్ ప్రాంగణంలో వైద్య శిబిరం



**09.12.21 (మీడియా సెల్)** కాకినాడ అచ్చంపేటలో గల నన్నయ యూనివర్సిటీ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ నందు మెడికల్ క్యాంపు నిర్వహించారు. తొలుత విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. కమల కుమారి ఇలాంటి మెడికల్ క్యాంప్ అవసరాన్ని ప్రతి విద్యార్థి మరియు వారి తల్లిదండ్రులు తప్పనిసరిగా తెలుసుకొని కుటుంబ సభ్యులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించాలని, వైద్య పరీక్షలు నిర్వహించడానికి యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ మొక్కా జగన్నాథరావు ఎప్పుడూ ప్రోత్సహిస్తారని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ వెంకట భావన్ని అల్లువాడ మాట్లాడుతూ ప్రతి విద్యార్థీ తప్పనిసరిగా శారీరక మరియు మానసిక వికాసాన్ని పెంపొందించడానికి వ్యాయామం, ధ్యానం, ప్రాణాయామం లాంటివి చేయాలని పేర్కొన్నారు అలాగే వివిధ రకాల జన్యు సంబంధిత వ్యాధులు, అంటు వ్యాధులు వాటి వ్యాప్తి మానసిక సంబంధ వ్యాధుల గూర్చి వాటిని ఎదుర్కొనే విధానాల గూర్చి విద్యార్థులతో చ ర్చిం చా రు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహన్ డయాబెటిక్ స్పెషలిటీ సెంటర్ , పార్థ డెంటల్ స్కిన్ హెయిర్ హాస్పిటల్ మరియు శ్రీ దత్త ఐ కేర్ హాస్పిటల్ షుగర్,బి.పి వివిధ రక్త పరీక్షలు దంత పరీక్షలు నేత్ర పరీక్షలు చర్మ వ్యాధులకు సంబంధించి విద్యార్థులకు బోధన మరియు బోధనేతర సిబ్బందికి పరీక్షలు నిర్వహించారు.



చిత్రం: జి.రోస్లీశ్రీ ఎమ్.ఏ. తెలుగు

# ఉత్సాహంగా మహిళల బాస్కెట్‌బాల్ జట్టు ఎంపికలు


మొదటి స్థానంలో నిలిచిన పెనుగొండ కళాశాల ఎస్‌వి కెపి

## 80 మంది క్రీడాకారిణులు హాజరు

**18.12.21 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలలు, వర్సిటీ మహిళల బాస్కెట్బాల్ జట్టు ఎంపికలు యూనివర్సిటీ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఈ పోటీలను వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ టి.అశోక్ ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019లో నిర్వహించిన దక్షిణభారత అంతర్ వర్సిటీ పోటీల్లో నన్నయ యూనివర్సిటీ జట్టు సెమీ ఫైనల్ వరకు పోరాడి నాల్గవ స్థానంలో నిలిచిందన్నారు. ఈసారి కూడా అదేస్ఫూర్తితో ఆడుతూ యూనివర్సిటీకి , మీ తల్లిదండ్రులకు మంచి పేరుప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. అనంతరం నిర్వహించిన అంతర్ కళాశాలల పోటీల్లో ఎస్వీకేపీ అండ్ కేఆర్ రాజు కళాశాల ( పెనుగొండ), ఏఎస్ మహిళా డిగ్రీ కళాశాల (కాకినాడ), గైట్ డిగ్రీ కళాశాల (రాజమహేంద్రవరం) మొదటి మూడుస్థానాల్లో నిలిచాయని టోర్నమెంట్ నిర్వాహక కార్యదర్శి సీహెచ్ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గెలుపొందిన విజేతలకు టోర్నమెంట్ ఛైర్మన్ డా. కె. సుబ్బారావు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం యూనివర్సిటీ జట్టుకు ఎంపికైన క్రీడాకారిణులను ఎంపికచేయగా వీరికి త్వరలోనే కోచింగ్ క్యాంపు నిర్వహిస్తామని సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ ప్రసాద్ , బాస్కెట్బాల్ సంఘ సెక్రటరీ అనిల్ జట్టు ఎంపిక కమిటీ సభ్యులు డా. ఎంవీవీఎస్ మూర్తి , పీడీలు డేవిడ్ , డా. బాలసత్యనారాయణ, డా. ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మన కళాశాలలు

## రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల






**కళాశాల చరిత్ర :**

ఆంధ్ర ప్రదేశ్ లోని తూర్పు గోదావరి జిల్లాలో పవిత్రమైన గోదావరి నది పాయ అయిన గౌతమి పాయకు ఒడ్డున ఉన్న రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ,ఆంధ్రప్రదేశ్ లోని ఉభయ గోదావరి జిల్లాల విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించడానికి 31-8-1981 న ప్రారంభించబడింది. ఈ కళాశాల 2 కోర్సులతో ఆరంభించి దినదినాభివృద్ధి చెందుతూ ప్రస్తుతం 16 విభాగాల ద్వారా 8 UG అదేవిధంగా 2 PG కోర్సులు అందిస్తోంది. ఇప్పటికి నలభై సంవత్సరాలుగా విద్యార్థులకు నాణ్యమైన సేవలందిస్తూ 41 వ సంవత్సరంలో ప్రవేశించింది. ఈ కళాశాల యూజీసీ చట్టం 1956 లోని 2f మరియు 12 (B ) సెక్షన్ ల కింద గుర్తించబడినది . యూజీసీ నిధుల ద్వారా వివిధ వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ప్రస్తుతం RUSA నిధుల కింద ప్రభుత్వం వారి సహకారంతో వివిధ అభివృద్ధి పనులు నిర్వహిస్తోంది. ఈ కళాశాల ఇప్పటివరకు రెండుసార్లు NAAC గుర్తింపు పొందింది ,ప్రస్తుతం మూడవసారి NAAC గుర్తింపు పొందుటకు సన్నద్ధమవుతోంది

ఈ కళాశాలలో 30 మంది ప్రధానాచార్యులుగా పని చేశారు. వారందరూ కళాశాల అభివృద్ధికి తమ తమ సహకారాన్ని అందించారు. 31వ ప్రధానాచార్యులుగా డా.చప్పిడి కృష్ణ 28 సెప్టెంబర్ 2021 నుండి ఈ కళాశాలలో విధులు నిర్వహిస్తూ కళాశాల అభివృద్ధికి సహకరిస్తున్నారు. వీరు ఈ కళాశాల ప్రధానాచార్యులుగా మాత్రమే కాకుండా zone1 మరియు zone 2 అనగా కృష్ణా జిల్లా నుండి శ్రీకాకుళం జిల్లా వరకు ఆరు జిల్లాలకు రీజనల్ జాయింట్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ కళాశాలకు భౌతిక శాస్త్ర సీనియర్ అధ్యాపకులు శ్రీ బిహెచ్. సత్య మూర్తి ఉప ప్రధానాచార్యులుగా విశేష సేవలు అందిస్తున్నారు.



డాక్టర్ సి.కృష్ణ, ప్రిన్సిపాల్



బి.సత్యమూర్తి, వైస్ ప్రిన్సిపాల్



శ్రీమతి సుభాషిణి, IQAC కో ఆర్డినేటర్

**వివిధ కోర్సులు :**

కళాశాలలో బిఎస్సి, బీకాం, బిఏ, ఎమ్మెస్సీ, ఎంకామ్ లతోపాటు జాబ్ ఓరియంటెడ్ కోర్సులు అయిన బిఎస్సి హార్టీ కల్చర్ , బిఎస్సి IOT కోర్సులను ఈ కళాశాల అందిస్తోంది.

**కళాశాలలో గల సౌకర్యాలు:**

50 కంప్యూటర్లతో 2 అధునాతన కంప్యూటర్ ల్యాబ్, ఇంటర్నెట్ ఫెసిలిటీ, ఉచిత వైఫై క్యాంపస్, 3 డిజిటల్ కంప్యూటర్ తరగతులు, 1వర్చువల్ కంప్యూటర్ తరగతి, ఫిజిక్స్ , కెమిస్ట్రీ ,బోటనీ, జువాలజీ లేబరేటరీలు సోలార్ ప్లాంట్ 10KW, ఎన్ ఎస్ ఎస్ ,ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్, విద్యార్థులకు మినరల్ వాటర్ సదుపాయం, సువిశాల ఆటస్థలం, అధునాతన జిమ్ సౌకర్యం కలదు.

**QUALITY INITIATIVES:**

**• NAAC-**

• నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ అనేది భారతదేశంలోని ప్రభుత్వ సంస్థ, ఇది ఉన్నత విద్యా సంస్థలను అంచనా వేసి, గుర్తింపునిస్తుంది. ఇది బెంగుళూరులో ప్రధాన కార్యాలయం మరియు యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ ద్వారా నిధులు సమకూరుస్తున్న స్వయంప్రతిపత్త సంస్థ

**• RUSA-**

• రాష్ట్రీయ ఉచ్ఛతర్ శిక్షా అభియాన్ (RUSA) అనేది కేంద్ర ప్రాయోజిత పథకం (CSS), అర్హత కలిగిన రాష్ట్ర ఉన్నత విద్యా సంస్థలకు వ్యూహాత్మక నిధులను అందించే లక్ష్యంతో 2013లో ప్రారంభించబడింది.

**• NIRF**

• నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ అనేది భారతదేశంలోని ఉన్నత విద్యా సంస్థలకు ర్యాంక్ ఇవ్వడానికి భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ద్వారా అనుసరించబడిన పద్ధతి. ఫ్రేమ్‌వర్క్‌ను MHRD ఆమోదించింది మరియు 29 సెప్టెంబర్ 2015న మానవ వనరుల అభివృద్ధి మంత్రిచే ప్రారంభించబడింది.

• AISHE-ALL INDIA SCORE OF HIGHER EDUCATION

**•ACADEMIC AUDIT**

• అకడమిక్ ఆడిట్ అనేది బోధన-అభ్యాస ప్రక్రియ యొక్క స్థాయిని నిర్ధారించడానికి ఒక కార్యాచరణ. ఇన్స్టిట్యూట్ స్థాయిలో జరుగుతుంది, ఇది 10 పాయింట్ల స్కేల్‌కు సంబంధించిన స్కేల్ ఆధారంగా నిర్వహించబడుతుంది. సబ్జెక్ట్ నాలెడ్జ్, ప్లానింగ్ అండ్ డెలివరీ, క్లాస్ కంట్రోల్, కమ్యూనికేషన్, అకౌంటబిలిటీ మరియు స్టూడెంట్స్‌కి సంబంధించిన టీచింగ్ డైమెన్షన్‌లు.

IQAC-INTERNAL QUALITY ASSURANCE CELL నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (NAAC) మార్గదర్శకాల ప్రకారం ప్రతి గుర్తింపు పొందిన సంస్థ ఇంటర్నల్ క్వాలిటీ అషఘ్యరెన్స్ సెల్ (IQAC)ని పోస్ట్-అక్రిడిటేషన్ క్వాలిటీ సస్టెనెన్స్ కొలతగా ఏర్పాటు చేయాలి. నాణ్యత పెంపుదల అనేది నిరంతర ప్రక్రియ కాబట్టి, IQAC సంస్థ యొక్క వ్యవస్థలో ఒక భాగం అవుతుంది మరియు నాణ్యత పెంపుదల మరియు జీవనోపాధి యొక్క లక్ష్యాలను సాధించే దిశగా పనిచేస్తుంది.

**BIO METRIC** - బయోమెట్రిక్ పరికరం ద్వారా విద్యార్థి & సిబ్బంది హాజరును సమర్పిస్తుంది.

OTLM APP- CCE యాప్‌లో తరగతి పనిని సమర్పించడం.

OAMDC(ONLINE ADMISSIONS)- OAMDC పోర్టల్ ద్వారా అడ్మిషన్ ప్రాసెసింగ్ జరుగుతుంది.





